జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం 12 నవంబర్ 2026 పేజీలు:12



విద్యతోనే సమాజంలో సమూల మార్పు

- విలువలతో కూడిన విద్యను అందించాలి


-- డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డా. మేరాజుల్లా ఖాన్

మహబూబ్‌నగర్, నవంబర్ 11 ప్రజా జ్యోతి బ్యూరో):

ప్రభుత్వ డైట్ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. మొహమ్మద్ మేరాజుల్లా ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మిగతా 2 లో

కుమ్మరుల కులవృత్తికి ప్రత్యేక స్థలం ఏర్పాటు చేస్తాం



వనపర్తి,

నవంబరు 11 (ప్రజాజ్యోతి):

కుమ్మరి సామాజికవర్గ అభ్యున్నతికి, వారి సంప్రదాయ కులవృత్తి పరిరక్షణకు అండగా ఉంటానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ఏర్పాటుకు ఆయన భూమిపూజ చేశారు.

మిగతా 2 లో

- మొల్లమాంబ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

అయిజ నూతన పిఎసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారం.



- చైర్మన్ బాధ్యతలు చేపట్టిన కురువ సుజాత రాముడు.

- వైస్ చైర్మన్ దళిత నాయకుడు దేవేంద్ర,

ఆలంపూర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ పిఎ సి ఎస్ ప్రాథమిక వ్యవసాయ రైతు సహకార సంఘం చైర్మన్ గా బుధవారం సంకాపురం గ్రామానికి చెందిన సంకపురం కురువ సుజాత ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ హాజరయ్యారు.

మిగతా 2 లో

ఉయ్యాలవాడ రేషన్ దుకాణంలో అక్రమాలు

- 5.39 క్వింటాళ్ల సన్నబియ్యం తక్కువగా గుర్తింపు

- డీలర్‌పై కేసు నమోదు

- బియ్యం, ఈ-పాస్ యంత్రం సీజ్

- రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ : నవంబర్ 11

(ప్రజా జ్యోతి)

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదప్రజలకు అం దించాల్సిన రేషన్ సరుకుల పంపిణీలో క్రమాలకు పాల్పడితే ఉపే క్షించేది లేదని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ హెచ్చరించారు.

మిగతా 2 లో



అయిజ నూతన పిఎసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారం.

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ.





కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సహకారం వల్ల కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన చిట్టచివరి కార్యకర్తకు కూడా ఏదో ఒక రకమైన పదవిని ఇచ్చి గుర్తిస్తామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ కావున రైతులకు సంబంధించి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని దానిలో భాగంగానే ఈరోజు పిఎసిఎస్ కమిటీలను వేసి రైతులకు సేవలు మరింత దగ్గర అయ్యేలా చూస్తుంది అన్నారు. అదేవిధంగా గతంలో కూడా తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా ఒక్క అలంపూర్ నియోజకవర్గం లోనే 40 కి పైగా కొనుగోలు కేంద్రాలను పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ రకాల పంటలను కొనుగోలు చేయడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్గా దొడ్డప్ప అత్యంత శ్రద్ధతో పనిచేశారని అన్నారు. అలాగే సంకపురం రాముడు కి గతంలో సింగిల్ విండోలో పనిచేసిన అనుభవం మరియు ఈ కమిటీలో నియమింపబడిన ప్రతి ఒక్కరూ రైతు సమస్యల పట్ల రైతు సంక్షేమ పథకాల పట్ల అవగాహన కలిగిన వ్యక్తులు కావడం వల్ల అయిజ పిఎసిఎస్ అభివృద్ధిలో మరింత ముందుకు పోతుంది అని విశ్వసిస్తున్నామని అన్నారు. అదేవిధంగా పిఎసిఎస్ కమిటీల ఎంపికలో సామాజిక న్యాయాన్ని పాటించడంతోపాటు ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇవ్వాలనే ఆలోచనతో అత్యంత క్షుణ్ణంగా పరిశీలించి ఈ ఎంపిక చేయడం జరిగిందని ప్రతి కార్యకర్తను ఏదో ఒక గుర్తింపు ఉండే బాధ్యతను పదవిని ఇచ్చి గౌరవిస్తామని తెలిపారు. అలాగే త్వరలోనే అయిజ పిఎసిఎస్ రెండుగా విభజించబడి చిన్న తాండ్రపాడు మరొక కొత్త పిఎసిఎస్ చైర్మన్ కూడా నియమిస్తామని తెలిపారు. అదేవిధంగా అయిజ కి కొత్త మార్కెట్ కమిటీ చైర్మన్గా కూడా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వ్యక్తులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. నాకు రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యం వల్ల మాత్రమే ఈ రోజు అలంపూర్ నియోజకవర్గంలో ఓడిపోయినప్పటికీ ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రతి పేదవాడికి చేరవేయగలుగుతున్నామని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం అలంపూర్ నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు. అదేవిధంగా ఒక్కసారి నాకు ఓటు వేసి ఎమ్మెల్యేగా చేసినందుకుగాను అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు గెలిచిన ఓడిన ఎల్లవేళలా సేవ చేస్తూనే ఉంటాను గొంతులో ప్రాణం ఉన్నంతవరకు అలంపూర్ ప్రజల శ్రేయస్సు కొరకే పని చేస్తాను అని సంపత్ కుమార్ అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు సన్నబియ్యం పెన్షన్లు ఉచిత కరెంటు ఉచిత బస్సు రైతు రుణమాఫీ ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని కనుక ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ సుజాత రాముడు వైస్ చైర్మన్ దేవేంద్ర మరియు సభ్యులు సిరిబిల్లి నడిపి నాగన్న.. డీలర్ హనుమన్న తోపాటు గ్రంధాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్ , రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావల్లి ఆచారి , మండల అధ్యక్షుడు బడే సబ్, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప వైస్ చైర్మన్ కుమార్, మేడికొండ లక్ష్మి కాంతారావు అయిజ పట్టణ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు ప్రకాష్ గౌడ్ ,పులికల్ హనుమంతు, జానయ్య, జనార్దన్ రెడ్డి, ఆర్ శ్రీధర్, హనుమంతు, నరసింహ, జయన్న, సర్పంచులు మాజీ ఎంపీటీసీ ఎంపీపీలు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ రేషన్ దుకాణంలో అక్రమాలు

మొదటిపేజీ తరువాయి



కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 9వ,తేదీన నాగర్ కర్నూల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలోని చౌకధరల దుకాణం (ఎఫ్.పీ షాప్ నెం: 3410024)పై జిల్లా పౌర సరఫరాల అధికారి హైదర్ అలీ ఖాన్ పఠాన్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తనిఖీ సందర్భంగా దుకాణ డీలర్ బాదం వెంకటస్వామి సమక్షంలో ఈ-పాస్ యంత్రంలోని నిల్వవి వరాలను,దుకాణంలోఉన్న భౌతిక నిల్వలను అధికారులు పరిశీలించి సరిపోల్చగా సన్నబియ్యం నిల్వల్లో ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించి ఈ-పాస్ యంత్రం ప్రకారం దుకాణంలో 15.39 క్వింటాళ్ల సన్నబియ్యంనిల్వ ఉండాల్సి ఉండగా, భౌతికంగా కేవలం 10 క్వింటాళ్లు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. దీంతో 5.39 క్వింటాళ్ల సన్నబియ్యం తక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు.తక్కువగా ఉన్న బియ్యానికి సంబంధించి డీలర్ ఎలాంటి సరైన లెక్కలు,రికార్డులుసమర్పించలేకపోయారు.లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ చేయకుండా,ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టించినట్లు అధికారులు తనిఖీలో గుర్తించి ఈ నేపథ్యంలో సంబంధిత డీలర్పై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ ఉత్తర్వులు 2016 లోని క్లాజ్ 17(వ) ఉల్లంఘన కింద,నిత్యావసర సరుకుల చట్టం--1955లోని సెక్షన్ 6-ూ ప్రకారం కేసు నమోదు చేసి దుకాణంలో మిగిలి ఉన్న 10 క్వింటాళ్ల పీడీఎస్ సన్నబియ్యంతో పాటు ఈ-పాస్ యంత్రాన్ని అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.సీజ్ చేసిన బియ్యాన్ని తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు భద్రపరిచేందుకు జిల్లా కేంద్రంలోని చౌకధరల దుకాణం నంబర్ 3410012 డీలర్ ఇందిరమ్మకు అప్పగించి,ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించినా,అక్రమంగా నిల్వచేసినా సంబంధిత డీలర్లపై కఠినచర్యలు తీసుకోవడంతో పాటు క్రిమిన ల్ కేసులను నమోదు చేస్తామని,రేషన్ దుకాణాల డీలర్లు నిబంధనలను తప్పని సరిగా పాటిస్తూ,అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన సరుకులను పారదర్శకంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.

కుమ్మరుల కులవృత్తికి ప్రత్యేక స్థలం ఏర్పాటు చేస్తాం

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించుకున్న మొల్లమాంబ రామాయణాన్ని సరళమైన భాషలో రచించి ప్రజలకు చేరువ చేశారని కొనియాడారు. ఆమె సాహిత్య సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. కుమ్మరి సోదరులు తమ సంప్రదాయ వృత్తిని కొనసాగించుకునేందుకు వనపర్తిలో ప్రత్యేక స్థలం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కుండలు, మట్టి వస్తువుల తయారీకి అవసరమైన మట్టిని తరలించడంలో ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానన్నారు. కుమ్మరి సామాజికవర్గ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి కుమ్మరి సామాజికవర్గ ప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.

విద్యతోనే సమాజంలో సమూల మార్పు

మొదటిపేజీ తరువాయి

ముందుగా భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. విద్య అనేది మనిషికి లభించే నిజమైన సంపద అని, సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి విద్యే ప్రధాన సాధనమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యకు ప్రాధాన్యతనిస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్య ప్రాముఖ్యతపై ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు పద్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యా విలువలను చాటుతూ సభికులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

- ఇది ప్రజా ప్రభుత్వం కాదు..? హామీలను విస్మరించే ప్రభుత్వం..!

- సిఐటియు జిల్లా కోశాధికారి పాదిల రామయ్య - క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా

నాగర్ కర్నూల్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో)

ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి, అమలు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి పొదల రామయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆశా వర్కర్లు సిఐటియు నాయకులతో కలిసి క్యాంప్ ఆఫీస్





ముందర ధర్నా నిర్వహించారు. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత ఆశ వర్గాలను విస్మరించిందని ఆయన ఆరోపించారు. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం కాదు సమస్యలను విస్మరించే ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు పర్వతాలు, ఐద్వారాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీత, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను సందర్శించిన కలెక్టర్

- ఓటింగ్ యంత్రాల భద్రత అత్యంత కీలకం

- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్: నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఎన్నిల నిర్వహణకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం),ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వీవీప్యాట్) యంత్రాల





భద్రత,నిర్వహణ పై ఈవీఎం,వీవీ ప్యాట్ యంత్రాల భద్రపరిచే గోదాంను,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గోదాంలో భద్రపరిచిన ఈవీఎం,వీవీప్యాట్ యంత్రాల వివరాలను పరిశీలించి యంత్రాల నిల్వకు సంబంధించిన రికార్డులు,నిర్వహణ పుస్తకాలు, ఇతర ముఖ్యమైన దస్త్రాలను తనిఖీ చేసి సంబంధిత వివరాలను అధికారులను అనడిగి తెలుసుకుని గోదాంలో యంత్రాల భద్రతకు తీసుకుంటున్న చర్యలు,రికార్డుల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు.ఎన్నికల ప్రక్రియలో ఈ.వీ.ఎంలు,వీవీప్యాట్ యంత్రాలు అత్యంత కీలకమైనవని, వాటి భద్రత, నిర్వహణ విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం నిర్వహణ, యంత్రాల భద్రపరిచే విధానం,సంబంధిత రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించడం చా లా ముఖ్యమని పేర్కొన్నారు.తనిఖీలో గుర్తింపుపొందిన రాజకీయపార్టీ ప్రతినిధులు ఎం.డి. హుస్సేన్, బాలకృష్ణ,ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి రవికుమార్,డి.టీ కల్పనతో సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది హాజరయ్యారు.



ధరూర్ నూతన వాల్మీకి ఆలయ నిర్మాణానికి 1,00,116/- రూపాయలను విరాళం అందజేసిన మాజీ జడ్పీటీసీ

- బిబాసు శ్యామల హనుమంతు నాయుడు

ఆలంపూర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి డివిజన ప్రతినిధి)

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి 1,00,116/- (ఒక లక్ష) రూపాయల విరాళాన్ని స్వయంగా వెళ్ళి,కమిటీ సభ్యులకు నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు, లక్ష్మీకాంత్ రెడ్డి, గంగాధర్,జయరాముడు, వీరేష్, రాము, నరసింహులు, మోహన్, మహేష్,వాల్మీకి కమిటీ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన - అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఆలంపూర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా అలంపూర్ మండలం, ఎర్రవల్లి మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మొత్తం 68 మంది లబ్ధిదారులకు ? 68,07,888/- (రూ. 68 లక్షల 7 వేల 888 రూపాయలు) విలువైన చెక్కులను అందజేశారు. అలాగే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచే ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



బడ్జెట్ లేకుండా సంక్షేమ పథకాలెందుకు?

ఆర్భాటంగా ప్రారంభించి.. మధ్యలోనే నిలిపివేస్తారా?

చేనేత పథకాలకు నిధులేవి? బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు?

రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించాలంటున్న చేనేత కార్మికులు

ఆలంపూర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పథకాలను ప్రవేశపెట్టడం స్వాగతించదగిన విషయమే. అయితే ఏదైనా సంక్షేమ పథకాన్ని ప్రారంభించే ముందు దానికి అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించి, నిరంతరంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. అందుకు విరుద్ధంగా ముందుగా ఆర్భాటంగా, అట్టహాసంగా పథకాలను ప్రారంభించి, ఆ తర్వాత నిధులు విడుదల చేయకుండా మధ్యలోనే నిలిపివేయడం వల్ల లబ్ధిదారుల్లో నిరాశ నెలకొంటోందని చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగాతెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలు నిధుల కొరతతో ఆశించిన స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు.

1. త్రిఫ్ట్ ఫండ్ పథకం::-

2025 మార్చిలో రెండేళ్ల కాలపరిమితితో ప్రారంభించిన ఈ పథకానికి ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించి విడుదల చేయలేదని కార్మికులు వాపోతున్నారు. కార్మికులు తమ ఆదాయంలో కొంత మొత్తాన్ని పొదుపు చేసుకుంటూ, ప్రభుత్వ సహకారంతో ఆర్థిక భరోసా పొందాలనే ఆశతో ఈ పథకంలో చేరారు. కానీ నిధుల విడుదల లేకపోవడంతో వారి ఆశలు నీరుగారుతున్నాయని అంటున్నారు.

2. చేనేత భరోసా పథకం:-

2024లో ప్రారంభించిన ఈ పథకానికి సైతం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో బడ్జెట్ కేటాయింపులు, నిధుల విడుదల జరగలేదని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



3. చేనేత బీమా పథకం:-

జియో ట్యాగింగ్ కలిగిన, త్రిఫ్ట్ ఫండ్ పథకంలో ఉన్న అర్హులైన చేనేత కార్మికులకు వయోపరిమితితో సంబంధం లేకుండా బీమా సదుపాయం కల్పించేలా ఈ పథకాన్ని అమలు చేశారు. అయితే ఎల్ఐసీకి ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రీమియం సకాలంలో చెల్లించకపోవడంతో బీమా సదుపాయం నిలిచిపోయిందని కార్మికులు చెబుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను ప్రకటించేటప్పుడు చూపించే ఉత్సాహం, వాటి అమలులోనూ కనిపించాలి. ఒకటి, రెండు నెలలు మాత్రమే ప్రీమియం చెల్లించి ఆ తర్వాత చేతులెత్తేయడం, నిధులు కేటాయించకుండా పథకాలను కాగితాలకే పరిమితం చేయడం వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూరుతుందని వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే బహిరంగ సభల్లో అట్టహాసంగా ప్రకటించిన పథకాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం, కేటాయించిన నిధులను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల చేనేత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ హామీలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న కార్మికులు నిధుల విడుదల కోసం



ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. అదేవిధంగా ముందు నిధులు.. ఆ తర్వాతే పథకాలు! ఇదే ప్రభుత్వాల విధానంగా ఉండాలని చేనేత కార్మికులు కోరుతున్నారు. ఏ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించినా, దానికి అవసరమైన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ముందుగానే కేటాయించి, పథకం నిరంతరాయంగా అమలయ్యేలా కార్యాచరణ రూపొందించాలి. కేవలం ప్రకటనలకే పరిమితమై, మధ్యలో పథకాలను నిలిపివేయడం ప్రజల్లో ప్రభుత్వాలపై నమ్మకాన్ని దెబ్బతీస్తుందని పేర్కొంటున్నారు. అదేవిధంగా ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం, సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యేలు చేనేత కార్మికుల సమస్యలపై స్పందించి త్రిఫ్ట్ ఫండ్, చేనేత భరోసా పథకాలకు అవసరమైన నిధులు కేటాయించి విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని, చేనేత బీమా పథకాన్ని పునరుద్ధరించాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా ఓట్ల కోసం హామీలు.. ప్రచారం కోసం పథకాల ప్రకటనలు కాకుండా, కులవృత్తులను నమ్ముకుని జీవిస్తున్న చేనేత కార్మికుల కుటుంబాలకు నిజమైన ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం

సీనియర్ సివిల్ జడ్జి నిష్కా పాత్రులు

మల్దకల్ నవంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నిష్కా పాత్రులు హాజరై విద్యార్థులకు వివిధ చట్టాలు, బాలల హక్కులు,చట్టపరమైన రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బాలలపై లైంగిక వేధింపులు,గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,బాలల హక్కులు,మహిళలు,బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలతో పాటు పోక్సో చట్టం గురించి వివరించారు. పిల్లలు తమకు ఎదురయ్యే అన్యాయాలు, వేధింపుల పట్ల భయపడకుండా ధైర్యంగా స్పందించాలని,అవసరమైనప్పుడు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, సంబంధిత అధికారుల సహాయం తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు తమ హక్కుల గురించి తెలుసుకోవడంతో పాటు సమాజంలో చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని,బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి. సురేష్,పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు యు.రాజేశ్వర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్,మల్దకల్ మండల లీగల్ వాలంటీర్ నరేందర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థుల్లో చట్టాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి న్యాయ విజ్ఞాన సదస్సులు ఎంతగానో దోహదపడతాయని ఉపాధ్యాయులు,విద్యార్థులు అభిప్రాయపడ్డారు.





బినూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు

ఆలంపూర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)





గద్వాల నియోజకవర్గం కె. టీ.దొడ్డి మండల కేంద్రంలో బుధవారం 2వ వార్డు మెంబర్ జంగిలప్ప నూతన గృహప్రవేశానికి హాజరై, వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట,అల్లపాడు ప్రతాప్, లక్ష్మీకాంత్ రెడ్డి,వెంకటేష్ నాయుడు,నక్క రవి,కావలి గోపి,కురవ సురేష్, కొండయ్య, టీ.రవి,వెంకటేష్ యాదవ్, గంగాధర్,సుభాష్ రంగారెడ్డి, నరసింహులు, గోవిందు, స్వామి, నరసింహులు, గోవిందు, వీరేష్, తిమ్మప్ప, రాముడు, ఆంజనేయులు, లక్ష్మణ, రంగస్వామి మరియు నాయకులు తదితరులు ఉన్నారు....

అక్షరాలకు అండగా నిలిచిన కలం మూగబోయింది.!

- ఉర్దూ జర్నలిస్ట్ షాబుద్దీన్ మృతికి

మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ సంతాపం

మహబూబ్‌నగర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):



జర్నలిస్టు షాబుద్దీన్ మరణవార్త తీవ్ర విషాదాన్ని నింపిందని మాజీ మంత్రి డాక్టర్ విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఉర్దూ జర్నలిస్ట్ షాబుద్దీన్ పరమపదించిన విషయం తెలుసుకున్న ఆయన, మృతుని నివాసానికి వెళ్లి పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం షాబుద్దీన్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన విషాద సమయంలో వారి బాధను పంచుకుంటూ, ధైర్యంగా ఉండాలని, ఈ కష్టకాలాన్ని అధిగమించే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. సమాజానికి వార్తల రూపంలో సేవలందించే జర్నలిస్టు కుటుంబంలో చోటుచేసుకున్న ఈ విషాదం బాధాకరమని పేర్కొంటూ, షాబుద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఒక కలం ఆగిపోయినా.. సమాజానికి ఆయన అందించిన సేవలు, జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి.

ఘనంగా యూనియన్ బ్యాంక్ 108వ వార్షికోత్సవ వేడుకలు

ఆలంపూర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

అయిజ పట్టణంలో స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో బ్యాంక్ 108వ వార్షికోత్సవ వేడుకలను మేనేజర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బ్యాంకు సిబ్బందితో కలసి కేక్ కట్ చేసి ఒకరికొకరు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అనంతరం మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఖాతాదారులకు మరింత మెరుగైన డిజిటల్ సేవలు, వివిధ రకాల రుణ సౌకర్యాలను వేగవంతంగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు శ్రీనాథ్ రెడ్డి డిప్యూటీ మేనేజర్, సురేందర్ అసిస్టెంట్ మేనేజర్, చంద్ర, ప్రవీణ్ కుమార్, చందన, రాజశేఖర్, నరసింహచారి సిబ్బంది మరియు స్థానిక ఖాతాదారులు పాల్గొన్నారు...





ఆలంపూర్ నియోజకవర్గ విజయుడు విజయుడు కి ఆశా వర్కర్ల వినతిపత్రం

డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెకు హెచ్చరిక

ఆలంపూర్ నవంబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ చౌరస్తా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు ని ఆశా వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు జిల్లా కమిటీ ప్రతినిధులు కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ మేరకు సమ్మె నోటీసుతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కి అందజేశారు. అలాగే ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రూ.50 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్, సెలవుల సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా రెండో పీఆర్సీ ప్రకారం రూ.30 వేల కనీస వేతనం, డీఏలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తమ న్యాయమైన డిమాండ్లను డిసెంబర్ 15లోగా పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేపడతామని యూనియన్ నాయకులు హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు



ఆశా వర్కర్ల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నర్వ మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు

నర్వ నవంబర్ 11 ప్రజా జ్యోతి



నర్వ మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నిష్పక్షపాత వార్తా కథనాలతో ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, ఆత్మకూరు మార్కెటింగ్ వైస్ చైర్మన్ డి కృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు శరణప్ప, నర్వ గ్రామ సర్పంచ్ టి హనుమంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు సద్దెల ఆంజనేయ రెడ్డి, బిసం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కమిషన్ల చరిత్ర మీది.. అభివృద్ధి బాధ్యత మాది

- అబద్ధపు ప్రచారాలతో ప్రజలను భయపెట్టొద్దు

- రైతుల పేరుతో రాజకీయం చేస్తే సహించేది లేదు

- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

- రైతులకు పెద్ద జీతగాడిలా పనిచేస్తా.. ప్రజల రుణం తీర్చుకుంటా: వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

రేవల్లి, నవంబరు 11 (ప్రజాజ్యోతి):



ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అభివృద్ధి పనుల ద్వారా వారి రుణం తీర్చుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని, రైతులకు పెద్ద జీతగాడిలా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఏదుల రిజర్వాయర్ నుంచి డీ-5 కాలువ ద్వారా ఏదుల, అనంతపురం గ్రామాల చెరువులకు సాగునీరు అందించేలా చేపట్టిన ప్రత్యేక కాలువ పనుల్లో భాగంగా బుధవారం ఆయన నీటిని విడుదల చేశారు. తన సొంత నిధులతో అవసరమైన పనులు చేపట్టి చెరువులకు నీరు చేరేలా కృషి చేసినట్లు తెలిపారు. సాగునీటి విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొంటున్నా తెలంగాణలో, ముఖ్యంగా వనపర్తి ప్రాంతంలో అలాంటి పరిస్థితులు లేవన్నారు. అయితే బీఆర్ఎస్ నాయకులకు మాత్రం కమిషన్ల కరువు వచ్చిందని, గతంలో కమిషన్లు దండుకున్నవారు ఇప్పుడు నీతులు చెబుతున్నారని విమర్శించారు. కరువు పేరుతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు.జగత పాలకులు ఏదుల గ్రామాన్ని దత్తత తీసుకున్నామని చెప్పుకున్నా, బ్యాంకు ఏర్పాటు మినహా చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో సుమారు 3,500 ఎకరాల భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్ పరిహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే అందించిందన్నారు. రైతులకు న్యాయం చేయలేని గత పాలకులు నేడు ఇతర ప్రాజెక్టుల పరిహారంపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. ఏదుల, కొంకలపల్లి, బండరావిపాకుల తదితర రిజర్వాయర్ ప్రభావిత గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆయా గ్రామాల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని చెప్పారు. రైతులకు పరిహారం, సాగునీరు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేయడంలో తాను ఎప్పుడూ వెనుకడుగు వేయనని, రైతుల సంక్షేమం, సాగునీటి అభివృద్ధి, గ్రామాల ప్రగతే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు సత్యశీలారెడ్డి, మండల అధ్యక్షుడు సుఖేందర్‌రెడ్డి, ఉమ్మడి గోపాల్‌పేట మండల యువజన అధ్యక్షుడు జానకిరాములు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, సర్పంచ్ పరుశురామ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టు షాబుద్దీన్ మృతి తీరని లోటు.!

- మోతి మజీద్‌లో పార్థివ దేహానికి ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి నివాళులు

- బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా అండగా ఉంటామని హామీ

మహబూబ్‌నగర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):



సీనియర్ జర్నలిస్టు, మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, ఎత్తేమాద్ ఉర్దూ దినపత్రిక జిల్లా ప్రతినిధి ముల్లా షాబుద్దీన్ అకాల మరణం జర్నలిజం రంగానికి తీరని లోటని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గుండెపోటుకు గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి షాబుద్దీన్ తుదిశ్వాస విడిచిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ గురువారం మహబూబ్‌నగర్ నగరంలోని మోతి మజీద్‌కు చేరుకున్నారు. అక్కడ షాబుద్దీన్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి ఈ కష్ట సమయంలో అండగా ఉంటామని, ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయ సహకారాలను అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజానికి తన కలం ద్వారా సేవలందించిన జర్నలిస్టు షాబుద్దీన్ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలీ, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్లు ఉన్నా నీళ్లేవి.. పాలమూరు రైతులకు కన్నీళ్లేనా.?

- ఎండిన పంటలు.. అప్పుల ఊబిలో అన్నదాతలు.!

- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాలమూరుకు మళ్లీ వలసల శాపం : మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

- ఎకరాకు రూ.25 వేల పరిహారం చెల్లించాలి -- రైతుల రుణాలు మాఫీ చేయాలి

మహబూబ్‌నగర్, నవంబర్ 11 ప్రజా జ్యోతి బ్యూరో):

ఒకవైపు ఎండిపోతున్న పంటలు.. మరోవైపు పెరుగుతున్న అప్పులు.. సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు.. వెరసి పాలమూరు అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారిందని మాజీ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వలసలను వెనక్కి రప్పిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మళ్లీ వలసలు ప్రారంభమయ్యాయని ఆరోపించారు.మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం పుల్పోనిపల్లి, మహమ్మదాబాద్ మండలం అన్నారెడ్డిపల్లి, కంచన్‌పల్లి గ్రామాల్లో ఎండిపోయిన పంటలను మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి పంట నష్టం, సాగునీటి కొరత, అప్పుల బాధలను అడిగి తెలుసుకున్నారు.

90 శాతం పనులు పూర్తయినా సాగునీరు అందించలేరా.?

ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పాలమూరు -- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం దాదాపు 90 శాతం పూర్తయిందని, మిగిలిన పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లు రద్దు చేసిందని విమర్శించారు. ప్రాజెక్టు పనులు పూర్తయి ఉంటే రైతులకు కాలువల ద్వారా సాగునీరు అందేదన్నారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి పరిస్థితులను ముందుగానే ఊహించి కేసీఆర్ హయాంలో రిజర్వాయర్లు నిర్మించారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. 800 కిలోమీటర్ల దూరంలోని కుప్పానికి నీళ్లు తీసుకెళ్లగలిగిన పాలకులు, కేవలం 8 కిలోమీటర్ల దూరంలోని పాలమూరు పొలాలకు నీళ్లందించలేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

కాళేశ్వరం పేరుతో రాజకీయం.. నీళ్లను వృథా చేశారని విమర్శ

కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యత ఇచ్చిందని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. అవసరమైన మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల 750 టీఎంసీల నీటిని దిగువకు వదిలేశారని విమర్శించారు. బీఆర్ఎస్ నిర్మించిన రిజర్వాయర్లు ఉన్నప్పటికీ సాగునీరు, తాగునీటి సమస్యలు తలెత్తడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.



రెండు తడుల నీటి కోసం రూ.2.50 లక్షల అప్పు.!

కంచన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు వెంకటయ్య పరిస్థితిని శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రెండున్నర ఎకరాల్లో సాగు చేసిన పంటను కాపాడుకునేందుకు రెండు తడుల నీటి కోసం రూ.2.50 లక్షలు అప్పు చేసి మూడు బోర్లు వేయించారని తెలిపారు. అయినప్పటికీ ఒక్క బోరులో మాత్రమే కొద్దిపాటి నీరు లభించిందన్నారు. పంట పెట్టుబడులకు చేసిన అప్పులకు తోడు బోర్ల కోసం చేసిన అప్పులు రైతును మరింత కష్టాల్లోకి నెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క వెంకటయ్య పరిస్థితి మాత్రమే కాకుండా పాలమూరులో అనేక మంది రైతుల దుస్థితికి ఇది అద్దం పడుతోందన్నారు.

ఎకరాకు రూ.25 వేలు ఇవ్వాల్సిందే.!

ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. రైతుల రుణాలను మాఫీ చేసి కొత్త పంట రుణాలు అందించాలని కోరారు. కరోనా కష్టకాలంలోనూ కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అందించిందని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులకు పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీరు, పశువులకు నీరు, పశుగ్రాసం ఉచితంగా అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

పంట నష్టాన్ని లెక్కించేందుకు అధికారులు రావడం లేదు : మహేష్ రెడ్డి

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో



పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, పంట నష్టాన్ని అంచనా వేసేందుకు అధికారుల బృందాలు క్షేత్రస్థాయికి రావడం లేదని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో ఆందోళనలు చేపట్టి ఒత్తిడి పెంచుతామని హెచ్చరించారు.

ఇది ప్రకృతి కరువు కాదు.. ప్రభుత్వ నిర్లక్ష్యంతో వచ్చిన కరువు : నవీన్ రెడ్డి

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న నీటిని ఒడిసిపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవడం వల్లే రైతులు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను నిలదీయండి.!

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను రైతులు ప్రశ్నించాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రెండేళ్లలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతులు అధైర్యపడవద్దని, పాలమూరు రైతాంగానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మాజీ ఎంపీపీ బాలరాజు, మాజీ జడ్పీటీసీ నరేందర్, సీనియర్ నాయకులు చెన్నయ్య, జంబూలయ్య, కృష్ణయ్య గౌడ్, రేఖమయ్య, వెంకటయ్య, హన్వాడ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ--కృష్ణ మధ్య ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడపాలని విజ్ఞప్తి...

మాగనూర్, నవంబర్ 11(ప్రజా జ్యోతి)

కాచిగూడ--కృష్ణ మధ్య ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపడంతో పాటు, ప్రయాణికుల సౌకర్యార్థం రైళ్ల సమయాల్లో మార్పులు చేయాలని మాగనూర్ గ్రామస్తులు దక్షిణ మధ్య రైల్వే ఆర్ఎం సంతోష్ కుమార్ వర్మను కోరారు. బుధవారం వార్షిక తనిఖీలో భాగంగా మాగనూర్ రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఆర్ఎంకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. అనంతరం కాచిగూడ నుంచి రాయచూర్‌కు మధ్యాహ్నం వచ్చే ప్యాసింజర్ రైలు ప్రయాణికులకు అంతగా ఉపయోగకరంగా లేదని, దాని సమయాన్ని మార్చి ఉదయం రాయచూర్ నుంచి కాచిగూడకు రైలు నడపాలని వినతిపత్రం అందజేశారు.గ్రామస్తుల విజ్ఞప్తిపై ఆర్ఎం సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.



విధి నిర్వహణలో కానిస్టేబుల్ మృతి.. కుటుంబానికి రూ.20 లక్షల బీమా భరోసా!

- ఆపదలో ఆదుకున్న పోలీస్ శాఖ, ఓరియంటల్ ఇన్సూరెన్స్ సంస్థ

- బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ డి. జానకి

మహబూబ్‌నగర్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):

కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును రోడ్డు ప్రమాదంలో కోల్పోయిన ఆ కుటుంబానికి పోలీస్ శాఖ ఆర్థిక భరోసాగా నిలిచింది. విధి నిర్వహణలో భాగంగా పోలీస్ కుటుంబాలు ఎదుర్కొనే అనుకోని విషాదాల సమయంలో బీమా పథకాలు అండగా నిలుస్తాయని నిరూపిస్తూ, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పోలీస్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.20 లక్షల బీమా పరిహారం అందించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖకు చెందిన స్వర్గీయ ఏఆర్‌పీసీ 613 ఎన్. గోపాల్ సింగ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ది ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకం కింద రూ.20 లక్షల పరిహారాన్ని మంజూరు చేసింది.ఈ మేరకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి బాధిత కుటుంబ సభ్యులకు రూ.20 లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో అనేక సవాళ్లను ఎదుర్కొంటారని, అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంలో బీమా పథకాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గోపాల్ సింగ్ కుటుంబానికి అండగా నిలిచి, బీమా క్లెయిమ్‌ను సత్వరమే పరిష్కరించి పరిహారం అందించిన ఓరియంటల్ ఇన్సూరెన్స్



సంస్థ అధికారులను అభినందించారు.పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి కుటుంబాల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను ఆదుకోవడం శాఖ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఓరియంటల్ ఇన్సూరెన్స్ డీజీఎం సి.ఎల్. గిరిధర్, రీజినల్ మేనేజర్ ఎం. విష్ణువర్ధన్, క్లెయిమ్స్ హబ్ మేనేజర్ వి.వి. సత్యవాణి, ఆర్ఐలు నగేష్, కృష్ణయ్య, అశోక్ కుమార్, క్లెయిమ్స్ హబ్ అధికారులు పి. రమేష్, పి. విద్యాసాగర్, పి. రాజ్ కుమార్, సూపరింటెండెంట్ కె. బాలరాజ్, సీనియర్ అసిస్టెంట్ అశోక్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

ఇటిక్యాల,ఎర్రవల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ 11:

సీఎం ఆర్ఎఫ్ చెక్కులను బుధవారం సాయంత్రం ఎర్రవల్లి మండల కేంద్రంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నివాసం కడ అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మధు నాయుడు,వైస్ చైర్మన్ శ్యాంసుందర్,మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి,యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి,వల్లూరు సర్పంచు రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





గ్రామీణాభివృద్ధి పనుల్లో జాప్యానికి తావివ్వొద్దు.!

- పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

- అధికారులకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ ఆదేశాలు



మహబూబ్‌నగర్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని, వివిధ అభివృద్ధి పనుల్లో నెలకొన్న జాప్యాన్ని నివారించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. బుధవారం ఆమె అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లాలో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి హామీ పథకం పురోగతి, మౌలిక వసతుల అభివృద్ధి పనుల మంజూరు, పెండింగ్ పనులపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం అమలులో జాబ్ కార్డుల స్థితిగతులు, కూలీల సమీకరణ, మేట్ల నియామకం, స్థానీకరణ, శిక్షణ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. జలసిరి పనులు, మెటీరియల్ కాంపోనెంట్ జనరేషన్‌పై కూడా అధికారులతో చర్చించారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించి నూతన గ్రామ పంచాయతీ భవనాలు, గ్రామ సంఘాల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల



నిర్మాణానికి సంబంధించిన మంజూరు ప్రతిపాదనలను సమీక్షించారు. గ్రామీణ నీటి సరఫరా పథకం కింద చేపట్టాల్సిన మరమ్మతు పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనుల మంజూరుపై చర్చించారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బకాయిల పరిష్కారం, పనుల జియో ట్యాగింగ్, జల్ శక్తి అభియాన్ కార్యక్రమం అమలు, పురోగతిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకతకు పెద్దపీట వేయాలని, ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని కమిషనర్ సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడంతో పాటు వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.గ్రామీణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఉపాధి అవకాశాలను పెంపొందించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, డీఆర్‌డీఓ నర్సింహులు, డీపీఓ వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

150 మంది అయ్యప్ప భక్తుల మాలధార

నాగర్ కర్నూల్ : నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ పట్టణంలోని శ్రీ ధర్మశాస్తా అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములశరణుఘోష నడుమ 150 మంది భక్తులు బుధవారం మాలధారణను స్వీకరించి మండల దీక్షను ప్రారం భించారు.న్యూ పాఠశాల సన్నిధానం గురుస్వామి కందూరు తిరుపతయ్య,మణికంఠ సన్నిధానం గురుస్వామి పసుపుల సుదర్శన్,సూర్యచంద్ర సన్నిధానం గురుస్వాముల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా గురుస్వాములు అయ్యప్ప దీక్ష విశిష్టతను వివరిస్తూ మండల దీక్ష కాలంలో భక్తులు నియమ నిష్ఠలు,పవిత్రత,బ్రహ్మచర్యం పాటిస్తూ సాత్విక ఆహారం తీసుకోవాలని,ప్రతిరోజూ స్వామివారికి పూజలు, భజనలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక చింతనతో గడపాలని తెలిపారు. అయ్యప్ప దీక్ష ద్వారా భక్తుల్లో క్రమశిక్షణ, సహనం, సమానత్వం,సోదరభావం పెంపొందుతాయన్నారు.150 మంది భక్తులు ఒకేసారి మాలధారణ చేయడంతో ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణ,శరణుఘోషతో మార్మోగి భక్తిమయంగా మారింది.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పసుపుల సుందర్ గురు స్వామి,ఆలయ ప్రధాన అర్చకులు గవ్వమఠం విజయకుమార్ శాస్త్రి పాల్గొన్నారు.



నీటి కష్టాలకు సేంద్రీయ సాగుతో చెక్.!

– తక్కువ నీటితో అధిక దిగుబడులు.. రైతులకు మెరుగైన ఆదాయం

– ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి : కలెక్టర్ ఖుష్బూ గుప్తా

– ఈర్లపల్లిలో 34 ఎకరాల గో ఆధారిత సమీకృత సేంద్రీయ వ్యవసాయ క్షేత్రం సందర్శన







మహబూబ్‌నగర్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):

మారుతున్న వాతావరణ పరిస్థితులు.. తగ్గుతున్న వర్షపాతం.. అడుగంటుతున్న భూగర్భ జలాలు.. భవిష్యత్తులో వ్యవసాయ రంగానికి సవాళ్లుగా మారనున్న నేపథ్యంలో రైతులు సాగు విధానాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలు, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు మెరుగైన ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు.బుధవారం జడ్చర్ల మండలం ఈర్లపల్లి గ్రామంలో రైతు రాజవర్ధన్ రెడ్డి 34 ఎకరాల్లో అభివృద్ధి చేసిన గో ఆధారిత సమీకృత సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సౌరశక్తితో పనిచేసే సోలార్ పాలీ టన్నెల్‌ను ప్రారంభించారు.

ఆవు పేడ.. ఆవు మూత్రంతో సేద్యం..

సోలార్‌తో అదనపు ఆదాయం.!

వ్యవసాయ క్షేత్రంలో అమలు చేస్తున్న సేంద్రీయ సాగు విధానాలను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. మునగతో పాటు వివిధ ఉద్యాన పంటలు, అంతర పంటల సాగు, పశుపోషణ, ఆవు పేడ, ఆవు మూత్రంతో తయారుచేస్తున్న సహజ ఎరువుల వినియోగం గురించి రైతు రాజవర్ధన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.సౌరశక్తిని వినియోగించి మునగ ఆకుల పొడి తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. పరిమిత నీటి వనరులతో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్న తీరును అభినందించారు.

నేల ఆరోగ్యమే రైతు భవిష్యత్తుకు భరోసా

అనంతరం రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. ఏ మొక్కను ఎక్కడ నాటాలి? వాటి మధ్య ఏయే అంతర పంటలు సాగు చేయాలి? నేల సారం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా అధిక ప్రయోజనాలు ఎలా పొందాలి? అనే అంశాలను శాస్త్రీయ అవగాహనతో అమలు చేస్తున్న ఈ వ్యవసాయ క్షేత్రం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగాన్ని తగ్గించే పంటల ఎంపికకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పప్పుధాన్యాలు, కూరగాయలు, చిరుధాన్యాలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయంలో ప్రారంభ దశలో కొంత శ్రద్ధ, నిరంతర పర్యవేక్షణ అవసరమైనప్పటికీ, దీర్ఘకాలంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, సాగు వ్యయాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు.

వ్యవసాయంలో యువత అడుగులు వేయాలి

వ్యవసాయ రంగంలో యువత భాగస్వామ్యం పెరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఐటీ వంటి ఇతర రంగాల్లో పనిచేస్తున్న యువత సైతం సేంద్రీయ వ్యవసాయం వైపు ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు. రైతుల పిల్లలు వ్యవసాయానికి దూరం కాకుండా ఆధునిక సాగు విధానాలపై అవగాహన, శిక్షణ కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున రైతులు తమ కుటుంబ అవసరాల కోసం కొంత భూమిలోనైనా రసాయన రహిత ఆహార పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రజలు ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలున్న ఆహార పదార్థాలను నిత్యాహారంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

సేంద్రీయ రైతులకు జిల్లా యంత్రాంగం అండ

రాష్ట్రవ్యాప్తంగా సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ రైతులకు మార్గదర్శకత్వం అందిస్తున్న విజయరామ్, హుస్సేన్ బాబు, ముకుంద రెడ్డి తదితరుల సేవలను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో మరిన్ని సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటుకు రైతులు, యువతకు అవసరమైన శిక్షణ, సాంకేతిక మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వేణుగోపాల్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సేంద్రీయ వ్యవసాయ నిపుణులు, రైతులు పాల్గొన్నారు.

రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

మాగనూరు, నవంబర్11(ప్రజా జ్యోతి)



ఈనెల 15 నుంచి 18 వరకు నల్లగొండలో నిర్వహించనున్న అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మాగనూరు మండల కేంద్రంలో మహాసభల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పుంజనూరు ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా నాయకుడు భరత్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ రైతు సంఘం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు, ఆహార పంటలకు రూ.30 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నవంబర్ 15న నల్లగొండలో నిర్వహించే భారీ బహిరంగ సభతో పాటు జాతీయ మహాసభలను రైతులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకుడు పుంజనూరు బాలరాజు, రైతు సంఘం నాయకుడు సాగరం ఆంజనేయులు, సీఐటీయూ నాయకులు బాగరి నర్సింలు, కుమ్మరి మారెప్ప, మంగలి సూర్యప్రకాష్, లంగటి హనుమంతు, పాటిమీది మారెప్ప, హరిజన ఉలిగప్ప, తిప్పయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 30 లోగా భూముల రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేయాలి

- శాటిలైట్ ద్వారా రాష్ట్రస్థాయిలో సర్వే పనుల పర్యవేక్షణ,

- సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నాగర్ కర్నూల్ : నవంబర్ 11 (ప్రజా జ్యోతి)





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిస్టాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే ప్రక్రియనునవంబర్ లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లు,రెవెన్యూ అధికారులను ఆదేశించారు.భూముల రీ సర్వే ప్రక్రియను రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తూ నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు.బుధవారం రెవిన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, ఉన్నతాధికారులతో కలి సి హైద్రాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లాల కలెక్టర్లు,రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియ పురోగతిని జిల్లాలవారీగా సమీక్షించి ఇప్పటివరకు పూర్తయిన గ్రామాల వివరాలు,ఇంకాసర్వే నిర్వహించాల్సిన గ్రామాల సంఖ్య,క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు,సాంకేతికసమస్యలను కలెక్టర్లనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూముల రీ సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రీసర్వే పనుల పురోగతిని రాష్ట్రస్థాయిలో శాటిలైట్ విధానం ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని,ప్రతి జిల్లాలో సర్వే పనులు నిర్దేశించిన లక్ష్యాలకనుగుణంగా ముందుకు సాగాలని,ప నుల పురోగతిలో జాప్యంజరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.మద్దిమడుగు గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియకు రాష్ట్రస్థాయి నుండి ప్రత్యేక సర్వేయర్ అధికారిని పంపించినట్లు మంత్రి తెలిపారు.రీసర్వేనిర్వహణలో క్షేత్రస్థాయిలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే గుర్తించి పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు.జిల్లాల్లో ఎక్కడా సర్వే ప్రక్రియకు ఆటంకాలు కలగకుండా అవసరమైన,పరిపాలనాపరమైన చర్యలు చేపట్టాలన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ జిల్లాలో భూముల రీ సర్వే పురోగతిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు.జిల్లాలోని 20 మండలాల పరిధిలో మొత్తం 72 గ్రామాల్లో మొదటివిడత భూముల రీ సర్వే ప్రక్రియ కొనసాగుతోందని ఇప్పటివరకు 19 గ్రామాలలో రీసర్వే ప్రక్రియ పూర్తయిందని,మిగిలిన గ్రామాల్లోనూ రీసర్వే పను లను వేగవంతంచేసి నిర్దేశిత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని,జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను సమగ్రంగా,పకడ్బందీగా నిర్వహిస్తున్నామని,ప్రభుత్వ భూములు,అటవీ భూములు,నీటిపారుదలశాఖ కుభూములతోపాటు రైతులకు చెందిన వ్యక్తిగత భూముల వివరాలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ సర్వే చేపడుతున్నట్లు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య,అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా,జిల్లా రెవెన్యూ అధికారి పాండు,జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సర్వేయర్ గిరిధర్,ఆర్డీవోలు అర్చన,బన్సీలాల్,జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశాలు.. లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి సంబరాలు





మాగనూరు, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):

మాగనూరు మండలంలోని అడవి సత్యవార్, కోల్పూర్ గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులు వాకిటి మొగులమ్మ (భర్త రమేష్), పోతుల స్వాతి (భర్త ఆంజనేయులు) నూతన గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల దీపావళి సంబరాల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివరామరెడ్డి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడవి సత్యవార్ సర్పంచ్ ఆనందమ్మ, మక్తల్ మార్కెట్ వ్యవసాయ డైరెక్టర్ శంకర్ లింగం, పంచాయతీ కార్యదర్శి ఏడుకొండలు, మోసిన్, నరసింహారెడ్డి, సంజీవరెడ్డి, నాగేష్, విష్ణువర్ధన్, పోతుల ముని, ముద్దు రాములు, లింగారెడ్డి, నాగప్ప, తిమ్మప్ప, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వికాసానికి పునాది వేసిన మహనీయుడు ఆజాద్.!

- స్వాతంత్ర్య సమరయోధుడిగా.. తొలి విద్యాశాఖ మంత్రిగా దేశానికి విశేష సేవలు

- మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం: అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):

దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వతంత్ర భారతదేశ విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ కొనియాడారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి, దేశ ప్రగతి సాధ్యమవుతుందని విశ్వసించిన ఆయన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకొని జిల్లా మైనారిటీ సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా అధికారులతో కలిసి ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి విద్యారంగ అభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తుచేశారు. దేశంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి, విద్యావకాశాల విస్తరణకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యారంగానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, జిల్లా మైనారిటీ సంక్షేమ అభివృద్ధి శాఖ ఎఫ్ఏసీ, గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి ఛత్రు నాయక్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు యూసుఫ్ బిన్ నజీర్, సయ్యద్



తకియుద్దీన్, ఎం.డి. రియాజ్, మిరాజ్ కుద్దూస్ బేగ్, ముస్లిం లీగ్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సాధిక్ హుస్సేన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూమి హక్కులపై రైతులకు భరోసా కల్పించండి.!

– భూ రీసర్వేలో పారదర్శకత ఉండాలి.. సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలి

– కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు – మరో 400 రోవర్ల ఏర్పాటు.. 22ఎ భూముల సమస్యలపై ప్రత్యేక దృష్టి

మహబూబ్‌నగర్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):

భూమి ప్రతి రైతుకు అత్యంత విలువైన ఆస్తి. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూముల విషయంలో రికార్డుల్లో తేడాలు, సరిహద్దుల వివాదాలు, విస్తీర్ణంలో వ్యత్యాసాలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను అధికారులు అత్యంత బాధ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ, వారి అభ్యంతరాలను స్వీకరించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు, సర్వే శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూ రీసర్వే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, 22ఎ భూముల సమస్యలపై సమీక్షించారు.

భూమి ఎంతుందో రైతుకు తెలియాలి.!

రెవెన్యూ రికార్డుల్లో నమోదైన భూమి విస్తీర్ణం ఎంత? రీసర్వేలో గుర్తించిన విస్తీర్ణం ఎంత? అనే వివరాలను భూ యజమానులకు వెంటనే తెలియజేయాలని మంత్రి సూచించారు. సర్వే పూర్తయిన తర్వాత రైతులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని తెలియజేసేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు.నోటీసులు జారీ చేసిన అనంతరం ప్రతి 15 రోజులకు ఒకసారి సంబంధిత గ్రామాల్లో చాటింపు నిర్వహించాలని, కలెక్టర్లు స్వయంగా గ్రామాల్లో పర్యటించి రైతుల సందేహాలను నివృత్తి చేయాలని ఆదేశించారు. భూ సమస్యలను కార్యాలయాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కార మార్గాలు చూపాలని సూచించారు.

మరో 400 రోవర్లు.. సర్వేకు మరింత వేగం

రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 708 రోవర్లతో భూ రీసర్వే కొనసాగుతోందని



మంత్రి తెలిపారు. ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలు, రెండు రోవర్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. మరో వారం రోజుల్లో అదనంగా 400 రోవర్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

ఎస్ఓపీలో మార్పులు.. అధికారుల సూచనలకు ప్రాధాన్యం

భూ రీసర్వే నిర్వహణకు ఇప్పటికే జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) అమలులో కొన్ని ప్రాంతాల్లో భిన్నమైన విధానాలు అనుసరిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. క్షేత్రస్థాయి అధికారుల అనుభవాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసి మరింత స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేస్తామని తెలిపారు. తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, ఆర్డీఓలు, రెవెన్యూ, సర్వే అధికారులతో సుదీర్ఘంగా సమీక్షలు నిర్వహించి భూ విస్తీర్ణంలో తేడాలు, ప్రభుత్వ భూములు, ఇతర వివాదాలపై చర్చించినట్లు వెల్లడించారు.

22ఎ భూముల సమస్యలకు పరిష్కారం చూపాలి

22ఎ భూములకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొన్ని జిల్లాల్లో సమస్యలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దుల విషయంలో గందరగోళానికి తావులేకుండా రెండు శాఖల అధికారులు సమన్వయంతో



క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిహద్దులను నిర్ధారించాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూముల గుర్తింపు

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను వేగవంతం చేసి అర్హులైన పేదలకు త్వరితగతిన లబ్ధి చేకూర్చాలని మంత్రి ఆదేశించారు. వరంగల్, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, హనుమకొండ నగరాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి అవసరమైన భూములను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలు ఏ దశలో ఉన్నప్పటికీ అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి, ఇళ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.రీసర్వేలో నల్గొండ, ఖమ్మం జిల్లాల పనితీరును అభినందించిన మంత్రి, వెనుకబడిన జిల్లాలు లక్ష్యాల మేరకు పనులు వేగవంతం చేయాలని సూచించారు. నిజామాబాద్ జిల్లా పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలకు సంబంధించిన భూమి హక్కులు, గృహ నిర్మాణం వంటి కీలక అంశాల్లో అధికారులు నిర్లక్ష్యానికి తావివ్వకుండా వేగం, పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఆర్డీఓ నవీన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలు బేఖాతర్.!

- పై అధికారుల ఆదేశాలంటూ కొత్త పర్సన్ ఇన్‌చార్జి నియామకం.!

- కొనసాగించాలంటూ అక్టోబర్ 7న హైకోర్టు ఉత్తర్వులు.. నవంబర్ 10న గోనెల శ్రీనివాసులుకు ఉద్వాసన.!

- జిల్లా మత్స్యశాఖ అధికారి రాధారోహిణికి బాధ్యతలు.. ఆదేశాలు ఇచ్చిన ఉన్నతాధికారులెవరు.? చట్టబద్ధత ఏమిటి.?

మహబూబ్‌నగర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):

చట్టాన్ని పరిరక్షించాల్సిన అధికారులే న్యాయస్థానాల ఆదేశాలను పక్కనపెడితే ప్రజలకు న్యాయంపై నమ్మకం ఎలా కలుగుతుంది.? హైకోర్టు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వాటి అమలుపై ప్రశ్నలు తలెత్తేలా మహబూబ్‌నగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో చోటుచేసుకున్న పరిణామాలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. హైకోర్టు ఆదేశాల ప్రకారం కొనసాగాల్సిన పర్సన్ ఇన్‌చార్జి గోనెల శ్రీనివాసులు ముదిరాజ్ స్థానంలో జిల్లా మత్స్యశాఖ అధికారి డి. రాధారోహిణిని కొత్త పర్సన్ ఇన్‌చార్జిగా నియమించడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. పై అధికారుల ఆదేశాల మేరకే ఈ నియామకం జరిగినట్లు సమాచారం అందుతున్న నేపథ్యంలో అసలు ఆదేశాలు ఇచ్చిందెవరు? వాటికి చట్టబద్ధమైన ప్రాతిపదిక ఏమిటి? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

హైకోర్టు ఉత్తర్వులు స్పష్టం.. అక్టోబర్ 7న కీలక ఆదేశాలు.!

ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు అక్టోబర్ 7, 2026న డబ్ల్యూపి నం.33746 ఆఫ్ 2026లో జారీ చేసిన ఉత్తర్వులు అత్యంత కీలకమైనవి. గౌరవ న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా విచారణ అనంతరం ఇచ్చిన ఉత్తర్వుల్లో గోనెల శ్రీనివాసులును జిల్లా మత్స్యకారుల సహకార సంఘంలో ఆయన నిర్వహిస్తున్న పర్సన్ ఇన్‌చార్జి బాధ్యతల్లో కొనసాగించాలని స్పష్టం చేశారు.తెలంగాణ సహకార సంఘాల చట్టం, 1964లోని సెక్షన్ 32(7)(ఏ)(ఐ) కింద ఆయనకు జారీ చేసిన ప్రొసీడింగ్స్ ప్రకారం ఎన్నికలు పూర్తయి, ఎన్నికైన మేనేజింగ్ కమిటీలు బాధ్యతలు స్వీకరించే వరకు కొనసాగించాలని న్యాయస్థానం ఆదేశించింది.అంతేకాకుండా, ప్రభుత్వ తరఫు న్యాయవాది సమర్పించిన వివరాల ప్రకారం నియామకం బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఒక సంవత్సరం లేదా ఎన్నికలు జరిగే వరకు, ఏది ముందైతే అది వర్తిస్తుందని కోర్టు ఉత్తర్వుల్లో ప్రస్తావించింది.చివరకు పిటిషనర్‌ను ప్రస్తుత స్థానాల్లో కొనసాగించాలని ఆదేశిస్తూ రిట్ పిటిషన్‌ను న్యాయస్థానం పరిష్కరించింది.

నవంబర్ 10న అనూహ్య పరిణామం..

రాధారోహిణికి బాధ్యతలు.!

అక్టోబర్ 7న హైకోర్టు ఉత్తర్వులు వెలువడిన నెల రోజుల్లోపే నవంబర్ 10న జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జిగా జిల్లా మత్స్యశాఖ అధికారి డి. రాధారోహిణి బాధ్యతలు చేపట్టినట్లు ఓ దిన పత్రికలో వార్త ప్రచురితమైంది. ఇప్పటివరకు పర్సన్ ఇన్‌చార్జిగా ఉన్న గోనెల శ్రీనివాస్ ముదిరాజ్ స్థానంలో ఆమెను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆ వార్తలో పేర్కొన్నారు.అయితే ఇక్కడే అసలు న్యాయపరమైన చిక్కు మొదలవుతోంది. హైకోర్టు ఒక వ్యక్తిని కొనసాగించాలని ఆదేశించిన నేపథ్యంలో, అదే బాధ్యతలో మరొకరిని నియమించడానికి ఏ అధికారిక ఉత్తర్వులు ఆధారమయ్యాయి.?



హైకోర్టు ఆదేశాల తర్వాత వాటిని సవరించేలా లేదా వాటి అమలును నిలిపివేసేలా ఏదైనా తదుపరి న్యాయస్థాన ఉత్తర్వులు వచ్చాయా.? లేక ఉన్న ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోకుండానే కొత్త నియామకం చేపట్టారా.?

పై అధికారుల ఆదేశాలంటూ బాధ్యత నుంచి

తప్పించుకోగలరా.?

రాధారోహిణి నియామకం పై అధికారుల ఆదేశాల మేరకు జరిగినట్లు సమాచారం. అదే నిజమైతే ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంటుంది. నియామకం చేపట్టిన అధికారి మాత్రమే కాకుండా, ఆదేశాలు జారీ చేసిన ఉన్నతాధికారులు కూడా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. హైకోర్టు ఉత్తర్వులు అందుబాటులో ఉన్నప్పుడు వాటిని పరిశీలించకుండా లేదా వాటి చట్టపరమైన పరిధిని నిర్ధారించకుండా ప్రత్యామ్నాయ నియామకానికి ఆదేశాలు జారీ చేశారా? ఒకవేళ జారీ చేస్తే అందుకు చట్టబద్ధమైన కారణాలేమిటి.? ఏ నిబంధనల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.? అన్నది వెల్లడించాలి. పై అధికారుల ఆదేశాల మేరకు వ్యవహరించామనే కారణం ఒక్కటే ఏ అధికారికీ చట్టబద్ధమైన బాధ్యత నుంచి మినహాయింపు కల్పించదు. న్యాయస్థానం ఆదేశాలకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా చర్యలు చేపట్టినట్లు నిర్ధారణ అయితే సంబంధిత అధికారుల బాధ్యతను కూడా పరిశీలించాల్సి ఉంటుంది.

కోర్టు ధిక్కరణకు దారితీసే చర్యేనా.?

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 215 ప్రకారం హైకోర్టుకు తన ధిక్కారాన్ని శిక్షించే అధికారం ఉంది. కోర్టు ధిక్కరణ చట్టం, 1971లోని సెక్షన్ 2(బి) ప్రకారం న్యాయస్థానం ఆదేశాన్ని ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడం సివిల్ కాంటెంప్ట్ పరిధిలోకి రావచ్చు.అయితే కొత్త నియామకం జరిగిందనే ఒక్క కారణంతోనే కోర్టు ధిక్కరణ జరిగినట్లు తేల్చలేం. హైకోర్టు ఉత్తర్వుల అమలు స్థితి, తదుపరి ఉత్తర్వులు ఏమైనా ఉన్నాయా, నియామకానికి ఉన్న చట్టబద్ధమైన అధికారం, సంబంధిత అధికారుల ఉద్దేశపూర్వక చర్యలు వంటి అంశాలను న్యాయస్థానం పరిశీలించాల్సి ఉంటుంది.
అయినప్పటికీ హైకోర్టు ఉత్తర్వుల అమలుకు విరుద్ధంగా చర్యలు తీసుకున్నారనే అనుమానాలు తలెత్తినప్పుడు వాటిపై సమగ్ర విచారణ



జరగాల్సిందే.

జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించాలి.!

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, రాష్ట్ర మత్స్యశాఖ, సహకార శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి.- అక్టోబర్ 7న హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సంబంధిత శాఖ పరిగణనలోకి తీసుకుందా?- నవంబర్ 10న కొత్త పర్సన్ ఇన్‌చార్జి నియామకానికి ఆదేశాలు జారీ చేసిన అధికారి ఎవరు?- గోనెల శ్రీనివాసులును బాధ్యతల నుంచి తప్పించడానికి పేర్కొన్న చట్టపరమైన కారణాలేమిటి?- హైకోర్టు ఉత్తర్వులను సవరించే లేదా నిలిపివేసే తదుపరి ఉత్తర్వులు ఏమైనా ఉన్నాయా?- కొత్త నియామకానికి సంబంధించిన ఫైల్ నోట్, న్యాయపరమైన అభిప్రాయం, ప్రభుత్వ ఆమోదం ఉన్నాయా?ఈ ప్రశ్నలకు అధికార యంత్రాంగం పారదర్శకంగా సమాధానం చెప్పాలి. అవసరమైతే నియామక ఉత్తర్వుల చట్టబద్ధతపై న్యాయపరమైన సమీక్ష చేపట్టాలి. అధికారులదే అంతిమ నిర్ణయమా.. న్యాయస్థానాల ఆదేశాలే శిరోధార్యమా.?మత్స్యకారుల సహకార సంఘం అనేది వందలాది మంది మత్స్యకారుల జీవనోపాధి, సంక్షేమంతో ముడిపడిన వ్యవస్థ. ఇలాంటి సంస్థల్లో పదవుల మార్పులు వ్యక్తిగత నిర్ణయాలకు, రాజకీయ లేదా అధికార ప్రయోజనాలకు వేదిక కాకూడదు. సహకార చట్టం, సంఘం ఉపనిబంధనలు, న్యాయస్థానాల ఉత్తర్వుల ప్రకారమే పాలన సాగాలి. హైకోర్టు ఆదేశాల ప్రకారం కొనసాగాల్సిన వ్యక్తి స్థానంలో మరొకరిని నియమించడానికి పై అధికారులు ఆదేశాలు ఇచ్చి ఉంటే, ఆ ఆదేశాలకు చట్టబద్ధమైన ఆధారం ఏమిటి? కోర్టు ఉత్తర్వుల కంటే అధికారుల ఆదేశాలే గొప్పవా?అధికారం శాశ్వతం కాదు.. పదవులు శాశ్వతం కాదు.. కానీ న్యాయస్థానాల ఆదేశాలను గౌరవించడం ప్రతి అధికారికి తప్పనిసరి బాధ్యత!ఈ వ్యవహారంలో వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చి, బాధ్యులెవరో తేల్చి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ఐజ పరిసరాల్లో ఎక్సైజ్ అధికారుల మెరుపు దాడులు..

రూ.6 లక్షల విలువైన సీహెచ్ స్వాధీనం!

-134.55 కేజీల సీహెచ్ పట్టివేత.. నిందితుడు రవీందర్ గౌడ్ అరెస్ట్

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) నవంబర్ 11:



జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 134.55 కేజీల సీహెచ్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన సీహెచ్ విలువ సుమారు రూ.6 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.ఈ ఘటనకు సంబంధించి నిందితుడు రవీందర్ గౌడ్‌ను టాస్క్‌ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు.స్వాధీనం చేసుకున్న సరుకును, నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం సంబంధిత అధికారులకు అప్పగించినట్లు సమాచారం.ఐజ పట్టణ పరిసర ప్రాంతాల్లో అక్రమ రవాణా,నిల్వలపై అధికారులు నిఘా పెంచిన నేపథ్యంలో ఈ దాడులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.